# కాలక్షేపం

* కిశోర్ *

చెరువుగట్టుమీద చేపలు పట్టువాడి దగ్గఱినించీ—హైకమాండులో వ్యవహారాలు దిద్దేవారి వఱకూ—మధ్యనున్న వ్యక్తులందరికీ ఒక్కొక్క కాలంలో ఏమీ తోచనట్టు కబుర్లు చెపుతారు. ఈ కాస్త కాలాన్ని దొర్లించలేక నొప్పులు పడేవాళ్ళని చూస్తుంటే జాలి, విచారం, కోపం, తాపం వగైరా వగైరాలు చాలా బాధపెడతాయి.

ఒకాయన సిగిరెట్లు ప్రియుడు. యీయనకీ అభ్యాసం ఎందుకు కలిగిందంటే—సోమరితనంగా గడిపేకాలం ఎక్కువట. అంచేత అప్పుడప్పుడూ—"వృధా పోవలసిన కాలాన్ని వ్యయం చేసేందికీ సిగిరెట్లకెంతైనా కృతజ్ఞుణ్ణి" అంటాడు. ఈయన తరహా విని ఏమనుకుంటారో మీరే ఆలోచించండి.

ఈయన భావమరది ఒక భావకవి. ఈయన ఒక రకం మనిషి. తోచినప్పుడల్లా చెలియలి కట్టమీద సుఖవాసం చేస్తాడు. అటువేపు ఎప్పుడు వెళ్ళినా కవిగారు తిష్టవేసికొని కూర్చుండటం ఎంతో వింతగా వుంటుంది. నిజంగా యీయనకి మరేమీ పనిలేదా అనిపిస్తుంది. ఎప్పుడేనా అడిగితే—"చల్లనిగాలిని అనుభవించటం, పరుగులుపెట్టే మేఘాల్ని చూచి ఆనందించటం, వాటిమీద తేలిపోను సౌధాల్ని నిర్మించుకుంటూ ప్రొద్దు పుచ్చటం, తదితర కలాపం—సామాన్యులకు చేతగాదని" వాదిస్తాడు. ఈయనగారి అభ్యుదయలోకానికి తోలితే బావుంటుందని వూహిస్తాను. మరేమంటారు ?

ఈకవిగారు కుటీరంలోనే యింకొకాయన వుండేవాడు. ఈయన వుద్యోగం నించి ఆలయానికి చేరగానే చికాకులుఱువ్వేవాడు. అభము శుభము ఎఱుగని యిల్లాలుపై దండయాత్రలు చేసేవాడు. ఈవిడ తొంభైతొమ్మిది రుసరుసలకు సహించి ఆ తర్వాత అవసరాన్ని పురస్కరించుకుని చీపురుతీసుకునేది. పాపమా అమాయకుడు పాలపై పొంగల్లే చటాలున తగ్గుతూ వుండేవాడు. ఈలోపు ప్రొద్దుపోవటం—భోజనాలకు పిలుపు రావటం, తటస్థించేది. అనుదినం అనుసరించే దినకృత్యాల్లో యిదొకటిలాగు పరిణమించింది వీరిలో. కానీ ఒక్క తమాషా. పగలంతా ఏవిధంగా వున్నప్పటికీ మిగిలిన కాలంలో ఎంతో అన్యోన్యంగా—అంటే చిలుకా గోరింకా అంటారే—ఆ విధంగా వుంటారు. ఈ మార్గంలో యీయన తీరిన కాలన్నిచంపేసే వాడు.

మరొక జట్టు. ఒకచోట చేరారంటే— ఏ విషయాన్ని పెల్లగించినప్పటికీ రాజకీయ కలాపంలో పరుగులు పెడుతుంది. ఎవరికి తోచిన భావాలు వాళ్ళు బైట పెడతారు. శాంతస్వభావులు చల్లగా విమర్శించుకున్నప్పటికీ—ఏ మాత్రం ముక్కోపి వొకడున్నా ఆ సభ కలకలాలతో ముష్టాముష్టి బాహాబాహీ ఐ పూరుకుంటుంది. నలుగురూ నాలుగు పార్టీలకు చెంది వుంటారు. ఒక్కొక్క పార్టీదీ ఒక్కొక్క తత్వం గనుక—యీ వ్యక్తుల్లోకూడా ఆ భావాలు అలానే విరిగి పడతాయి.

ఏ విధమైన తత్వమున్నప్పటికీ కాలక్షేపం చెయ్యటం అట్టే కష్టంగా వుండను గానీ—మదనపడుతున్న వనితప్రియుని కోసరం నిరీక్షించి—వెదకి, భగ్నహృదమై వున్నప్పుడు, ఆశతో సరణులు వెతికే కాలం ఒక్కొక్క నిముషం ఒక్కొక్క దినమై పూరుకుంటుది. ఆపె తాపత్రయాన్ని ప్రత్యక్షంగా గ్రహించ గలిగితే ఎంతైనా జాలి వేస్తుంది.

టెలిగ్రామ్: "చెన్నిస్" కర్మాగారం: రంగూన్
గ్యారంటీతో మేము బర్మా ఫ్యాక్టరీ రంగూన్ కమలములను సప్లయ్ చేస్తాము.
ఒరిజినల్
రిజిస్టర్డ్ వీల్ మార్కు వజ్రాలు రిజిస్టర్డ్
ప్రసిద్ధమైన
చెన్నీస్ వజ్రాలు
ORIGINAL WHEEL BRAND CHEMICAL DIAMONDS
అన్ని పట్టణాలలోనూ షరాబువ్యాపారులవద్ద దొరకును
చెన్నిరాధాకృష్ణ & కో., పెద్దబజారు, తిరుచునాపల్లి
"విక్టరి స్టార్ కమలములు"
(ఎక్స్ట్రా సుపర్ఫైన్ రకం)
CHENNI RADHAKRISHNA & Co.,
BIG BAZAAR, : : TRICHINOPOLY.